PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శనివారం SATURDAY 06.09.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు : 4 pages : 4 | సంపుటి :1 || సంచిక :03 | ధర : 4.00 | చతుర్దశి

శనివారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-09 వరకు, తదుపరి అనురాధ, వర్జ్యం: పగలు 1-34 నుంచి పగలు 3-20 వరకు, రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 5-02 వరకు.దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ము హూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు.అమృతకాలం: రాత్రి 12-14 నుంచి రాత్రి 2-01 వరకు.

CIRCULATED AT : WARANGAL, HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA ,ADILABAD, NIZAMABAD, RANGAREDDY, MAHABUBNAGAR, MEDAK

WWW.MEKARTHI DINAPATRIKA.COM

## మిలాద్ ఉన్ నబి సందర్భంగా గ్రంథానికి ప్రత్యేక ప్రార్థనలు



**మేకార్తి దినపత్రిక గట్టు, సెప్టంబరు**

అగ్గి పెట్టేకన్నా చిన్న సైజులో ఉన్న అరుదైన అ తి చిన్న పురాతనమై రెండు పవిత్ర ఖురా న్ గ్రంథాలకు గట్టులోని జామియా మసీదులో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా శుక్రవారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పండుగ సందర్భంగా మాత్రమే వీటిని కిందకు దింపి ప్రార్థనలు చేయడం ఆనవాయితీ. ఏడాదికి ఒక్కసారి మహమ్మ ద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మాత్ర మే వీటిని కిందకు దింపి ప్రార్థిస్తారు. అతి చిన్న గ్రంథంలోని అక్షరాలను భూతద్దంతో చూస్తేనే లిపి కన్పిస్తుంది. ఈ గ్రంథంలో మొత్తం 480 పేజీలు.. 30 పర్వాలు ఈ గ్రం థంలో ఉన్నాయని ముస్లిం మత పెద్దలు తెలిపారు. ఇలాంటి అరుదైన పురాతన ఖు రాన్ గ్రంథాలు కేవలం గట్టులో మాత్రమే ఉన్నాయని మత పెద్దలు పేర్కొంటున్నారు. గట్టుకు చెందిన ముస్లింలు తర తరాలు గా గ్రంథాలను భద్రపరుస్తూ వస్తున్నారు. మండల కేంద్రమైన గట్టులోని జామియా మసీదుతో పాటు బిచ్చాలపేటలోని మసీదు లో ఉన్నాయి. మొగల్ చక్రవర్తుల కాలంలో ఈ మసీదులను నిర్మించారని చెబుతున్నా రు. అప్పటి నుంచి ఈ గ్రంథాలు ఇక్కడ ఉ న్నాయని ముస్లింలు పేర్కొంటున్నారు. ఈ గ్రంథాలను దర్శించుకుంటే పాపాలు పోతాయని వారి విశ్వాసం. అందుకే మిలాద్ ఉ న్ నబీ సందర్భంగా ఇతర ప్రాంతాల నుం చి ముస్లిం మత పెద్దలు గట్టుకు వచ్చి చి న్న గ్రంథాలను దర్శించుకుని ప్రార్థనలు చే సుకుని వెళ్తారని ముస్లింలు తెలిపారు

# ఖైరతాబాద్ మహా గణపతిని
# దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి






**మేకార్తి దినపత్రిక హైదరాబాద్:**

ఖైరతాబాద్ మహా గణపతి గంగమ్మ ఒడికి చేరనున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు ఖైరతాబాద్ వినాయకుణ్ని దర్శించుకున్నారు. బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ 71 ఏళ్ల క్రితం ఒకే ఒక్క అడుగుతో వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించింది. ఆనాడు ప్రారంభమైన గణేష్ ఉత్సవాలు ఈ నాటికి 71 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి. గణేష్ ఉత్సవాలంటే.. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలని దేశ ప్రజలు చర్చించ ుకుంటున్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా అన్నింటిని భరించుకుంటూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్సవాలను నిర్వహించినందుకు ఉత్సవ కమిటీలోని ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను నిర్వహిం చుకున్నాం. మహా గణపతి నిమజ్జనానికి ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. మత సామరస్యానికి హైదరాబాద్ నగరం గొప్ప ఉదాహరణ. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు తెలంగాణకి మంచి పేరు తెచ్చి పెట్టాయి' అని అన్నారు. కాగా, ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకోవడానికి ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్మనీకి చెందిన బేబిగ్ మెడికల్ కంపెనీ చైర్మన్, సీఈవో జార్జ్ చాన్ ప్రతినిధి బృందం కలిసింది. తెలంగాణలో మెడికల్ పరికరాల ఉత్పత్తి యూనిట్‌ను ప్రారంభించడానికి ఆసక్తి చూపుతున్నట్లు జర్మన్ కంపెనీ తెలిపింది. ఇందుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబంధించి అధ్యయనం చేసి రిపోర్టు అందించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెడికల్ పరికరాలతోపాటు, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను సీఎం కోరారు

# హైడ్రా పేరిట మోసం
## రూ.50 లక్షలు వసూలు



**మేకార్తి దినపత్రిక హైదరాబాద్:**

వ్యక్తితో కలిసి డిజిటల్ మీడియా ప్రతినిధులు హైడ్రా పేరు చెప్పి కొందరు రూ.50 లక్షలు వసూలు చేయడంతో ఆ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. హైడ్రాకు ఫిర్యాదు చేయాలనుకుంటే బుద్ధభవన్‌లోని సంస్థ కార్యాలయంలో అధికారులను నేరుగా సంప్రదించాలని కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

హైడ్రా పేరిట మోసం.. రూ.50 లక్షలు వసూలు

ఓ వ్యక్తితో కలిసి డిజిటల్ మీడియా ప్రతినిధుల దందా పోలీసులకు సంస్థ ఫిర్యాదు ఓ వ్యక్తితో కలిసి డిజిటల్ మీడియా ప్రతినిధులు హైడ్రా పేరు చెప్పి కొందరు రూ.50 లక్షలు వసూలు చేయడంతో ఆ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. హైడ్రాకు ఫిర్యాదు చేయాలనుకుంటే బుద్ధభవన్‌లోని సంస్థ కార్యాలయంలో అధికారులను నేరుగా సంప్రదించాలని కమిషనర్ ఏవీ రంగనాద గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఆక్రమణలు, కబ్జాలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. హైడ్రా అధికారులు బంధువులు, మిత్రులు, సన్నిహితు లు.. మీ పనులు చేయిస్తామంటూ కొందరు వ్యక్తులు ప్రజలను మభ్యపెట్టిఅక్రమార్జనకు పాల్పడు తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, అలాంటివారి పట్ల అప్రమత్తంగా ఉండాలని,మోసపో వద్దని సూచించారు. వెలుగు'లోకి మోసం తుక్కుగూడ మునిసిపాలిటీ మంఖాల్ గ్రామం పరిధిలోవర్టెక్స్ నిర్మాణ సంస్థలే అవుట్ అభివృద్ధి చేసింది. సూరం చెరువును ఆక్రమించడంతో పాటు కొత్తకుంటలో మట్టిపోసి బాక్స్ డ్రైన్ నిర్మించిందనే ఫిర్యాదు హైడ్రాకు అందింది విచారణ చేపట్టిన హైడ్రా నిర్మాణ సంస్థపై రెండు కేసులు నమోదు చేసింది. తమ భూమిని ఆక్రమిం చి వర్టెక్స్ సంస్థ రోడ్డు నిర్మించిందని చైతన్యరెడ్డి హైడ్రాకు ఫిర్యాదు చేశాడు. ఇరు పక్షాలతో అధికారులు మాట్లాడారు. ఈ క్రమంలో ఫిర్యాదుకు సంబంధించి ఓ వ్యక్తికి రూ.50 లక్షలు ఇచ్చానని చెప్పాడు. దీనిపై సమగ్ర విచారణజరిపిన హైడ్రా. హైకోర్టు బార్ కౌన్సిల్ నుంచి తొలగించిన ఓవ్యక్తి, అందరి జీవితాల్లో 'వెలుగు'లు నింపుతామనేఓడిజిటల్ మీడియా రిపోర్టర్, మరోడిజిటల్ మీడియాప్రతినిధి కలిసి డబ్బులు తీసుకున్నట్టు నిర్ధారణకు వచ్చారు రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు ఆముగ్గురిపై పహాడీషరీఫ్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశా

# కల్వకుంట్ల కుటుంబం
# తెలంగాణ వనరులను దోచుకుంది

**మేకార్తి దినపత్రిక జనగామ, :**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాట్ కామెంట్స్ చేశారు. కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న గొడవలు ఆస్తికి సంబంధించినవేనని ఆరోపించారు. ఇవాళ(శుక్రవారం) జనగామ జిల్లాలోని లింగాల గణపురం మండలం నవాబుపేట రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేశారు. అనంతరం కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడారు.

పదేళ్ల అధికారంలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ వనరులను దోచుకుందని విమర్శించారు. ధరణిని అడ్డుపెట్టుకొని వేల ఎకరాల భూములు కబ్జా చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును (%ఖుశ్రీవంష్ట్రఝుతీథుఎ ౯ాతీశీయవష్%) అడ్డుపెట్టుకొని కేసీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు సంపాదించిందని ఆక్షేపించారు. వేల ఎకరాల భూములు, వేలకోట్ల రూపాయలు పంచుకునే క్రమంలో కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు కడియం శ్రీహరి. కేసీఆర్ కుటుంబ గొడవలతో తెలంగాణ ప్రజలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడానికి ప్రధాన కారణం కేసీఆర్ బిడ్డ లిక్కర్ కేసులో ఇన్వాల్వ్ అయినందుకేనని షాకింగ్ కామెంట్స్ చేశారు.



కవిత లిక్కర్ కేసులో విచారణను ఎదుర్కోవడం అనేక రోజులు జైల్లో ఉండటం సరైన పద్ధతి కాదని తాను బయటకు వచ్చానని చెప్పుకొచ్చారు. అవినీతి డబ్బులను పంచుకోవడంలో వారి మధ్య జరిగిన గొడవే తప్పా.. మరి ఇంకా ఏం లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు.

# హైదరాబాద్ వాసులకు బిగ్ అలర్ట్
## 6న నిమజ్జనం సందర్భంగా పలు రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు దారి మళ్లింపులు



**మేకార్తి దినపత్రిక హైదరాబాద్:**

ఈనెల 6వ తేదీ నిమజ్జనం సందర్భంగా పలు రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు సీపీ సీవీ ఆనంద్() తెలిపారు. 7వ తేదీ సాయంత్రం వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని అన్నారు. ప్రధానంగా బాలాపూర్ నుంచి కట్టమైసమ్మ టెంపుల్, గుర్రం చెరువు, చార్మినార్, మదీన, అఫ్జల్‌గంజ్, ఎస్‌ఏ బజార్, ఎంజే మార్కెట్, ఆబిడ్స్, బషీర్‌బాగ్ లిబర్టీ మీదుగా ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ నుంచి సంగీత్, ప్యాట్నీ, ప్యారడైజ్ తదితర ప్రాంతాల్లో ఆంక్షలు అమల్లో ఉంటాయి.

ఎర్రగడ్డ వైపు నుంచి వచ్చే వాహనాలు ఎస్‌ఆర్‌నగర్, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్ మీదుగా ట్యాంక్ బండ్ వైపునకు చేరుకుంటాయి. కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువుకు ఇతర వాహనాలను అనుమతించరు. కూకట్‌పల్లి నుంచి మాదాపూర్ వైపు వచ్చే వాహనాలను జేఎన్‌టీయూ మీదుగా మాదాపూర్ వైపు మళ్లిస్తారు. హైటెక్ సిటీ నుంచి కూకట్‌పల్లి వెళ్లే వాహనాలను రెమిడీ ఆస్పత్రి వైపు పంపుతారు. ప్రగతి నగర్‌లో శ్రీనివాస స్టీల్స్ నుంచి మూడు కోతుల బొమ్మవరకు రోడ్డును మూసివేస్తారు. గండిమైసమ్మ నుంచి బాలానగర్ వైపుకు వెళ్లే వాహనాలను బహదూర్‌పల్లి జంక్షన్ వద్ద మళ్లిస్తారు. గచ్చిబౌలి నుంచి ఆరాంఘర్ వైపు వెళ్లే వాహనాలను ఎగ్జిట్ 17 నుంచి దారి మళ్లిస్తారు.

గణేశ్ నిమజ్జనానికి 600 ప్రత్యేక బస్సులు

గణేశ్ నిమజ్జనాల నేపథ్యంలో శనివారం నగరంలోని ముఖ్య ప్రాంతాల నుంచి ఖైరతాబాద్, లక్డీకపూల బషీర్‌బాగ్, పాత ఎమ్మెల్యే క్వార్టర్స్ ప్రాంతాలకు 600 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ ఈడీ రాజశేఖర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

నిమజ్జనాలు చూసేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు. గ్రేటర్‌లోని 31 ప్రాంతాల నుంచి స్పెషల్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు, రద్దీ ప్రాంతాల్లో సూపర్ వైజర్లను నియమించినట్లు తెలిపారు. ప్రత్యేక బస్సుల వివరాల కోసం కోఠి బస్ స్టేషన్(9959226160) రేతి ఫైల్ బస్ స్టేషన్ (9959226154) నెంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు

# బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం




**మేకార్తి దినపత్రిక**

మేడిగడ్డ మూడు పిల్లర్లు కుంగితే రేవంత్‌రెడ్డి సర్కార్ రాద్ధాంతం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. వానాకాలంలో విద్యుత్ డిమాండ్ ఉండదని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి అధినేత కేసీఆరే సుప్రీం అని, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఉద్ఘాటించారు. ఎవరి విషయంలోనైనా నిర్ణయం పార్టీదేనని స్పష్టం చేశారు. లండన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావే శంనిర్వహించా రు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని మాట్లా డారు.ప్రజలకు సేవ చేయడమే తనకు కేసీఆర్ నేర్పించారని నొక్కిచెప్పారు. మేడిగడ్డ మూడు పిల్లర్లు కుంగితే రేవంత్‌రెడ్డి సర్కార్ రాద్ధాంతం చేస్తోందని ధ్వజమెత్తారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోం దని ప్రశ్నించారు. వానాకాలంలో విద్యుత్ డిమాండ్ ఉండదని చెప్పుకొచ్చారు.ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపో సుకోవచ్చని తెలిపారు. హైడ్రాతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని విమ ర్శించారు. ఎన్నారైలు తెలంగాణంలో పెట్టుబడులు ఎందుకు లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు

మేకార్తి దినపత్రిక
PRGI NO: TGTEL/35/A2356
06- 09 -2025 శనివారం
WWW.MEKARTI DINAPATRIKA.COM

# జాతీయం

## భారీ ఎన్ కౌంటర్

### మావోయిస్టులకు ఎదురుదెబ్బ





**మేకార్తి దినపత్రిక ఛత్తీస్‌గఢ్:**
నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. కాగా, ఈ ఘటన ఇవాళ (శుక్రవారం) ఉదయం దంతెవాడ- బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది.
దంతెవాడ- బీజాపూర్ సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలపై పోలీసులకు సమాచారం అందడంతో ప్రత్యేక దళాలు కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో ఇరువైపులా కాల్పులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మరణించారు. సంఘటనా స్థలంలో ఆయుధాలు, బుల్లెట్లు, పేలుడు పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్ తో ఆ ప్రాంతంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కాగా, మృతి చెందిన మావోయిస్టులను గుర్తించే పనిలో భద్రత దళాలు ఉన్నాయి.

## భారత్‌లో తొలి టెస్లా కారు డెలివరీ




**మేకార్తి దినపత్రిక**
భారత్‌లో ఇటీవల కార్యకలాపాలు ప్రారంభించిన విద్యుత్ కార్ల దిగ్గజం టెస్లా తాజాగా తొలి కారును డెలివరీ చేసింది. దేశంలో టెస్లాకు తొలి కస్టమర్‌గా మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ నిలిచారు. ముంబైలోని టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో సంస్థ ప్రతినిధులు మోడల్ వై కారు తాళాలను మంత్రికి అందజేశారు. ఈ షోరూమ్‌ను టెస్లా జులైలో ప్రారంభించిందిటెస్లా కారును డెలివరీ తీసుకున్న సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది వ్యక్తిగత అవసరాల కోసం చేసిన కొనుగోలు కాదని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న పర్యావరణహిత లక్ష్యాలకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. విద్యుత్ వాహన వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు తాను స్వయంగా కారును డెలివరీ తీసుకున్నట్టు తెలిపారు పర్యావరణహిత సుస్థిర రవాణా వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు ఈ కారును తన మనవడికి బహుమతిగా ఇవ్వనున్నట్టు తెలిపారు. రాబోయే పదేళ్లల్లో విద్యుత్ వాహన వినియోగం భారీ స్థాయిలో పెంచాలన్నది మహారాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు ప్రకటించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో దాదాపు 5 వేల వరకూ ఈ-బస్సులు ఉన్న విషయాన్ని కూడా ప్రస్తావించారు
ఇక టెస్లా మోడల్ వై కారుకు సంబంధించి రెండు వేరియంట్స్ అందుబాటులో ఉన్నాయి. 60కేడబ్ల్యూహెచ్ ఎల్ఎఫ్‌పీ బ్యాటరీతో కూడిన రియర్ వీల్ డ్రైవ్ వేరియంట్‌ను ఒక్కసారి చార్జ్ చేస్తే గరిష్ఠంగా 500 కిలోమీటర్ల వరకూ ప్రయాణించవచ్చు. మరింత శక్తిమంతమైన బ్యాటరీ కలిగిన లాంగ్ రేంజ్ రియర్ వీల్ డ్రైవ్ వేరియంట్‌తో సింగిల్ చార్జ్‌కు గరిష్ఠంగా 622 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. ఇక టెస్లా త్వరలో ఢిల్లీలో మరో షో రూమ్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది

## బీడీ, బిహార్ బితోనే మొదలవుతాయి



**మేకార్తి దినపత్రిక న్యూఢిల్లీ:**
అసెంబ్లీ ఎన్నికలకు బిహార్ సిద్ధమవుతున్న వేళ సిగరెట్, పొగాకు, బీడీలపై కేంద్రం నిర్ణయించిన జీఎస్‌టీ లను విమర్శిస్తూ కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఒక పోస్టు వివాదమైంది. బీడీ, బిహార్ 'బి'తోనే మొదలవుతాయని, వాటిని ఇకపై పాపంగా పరిగణించాల్సిన అవసరం లేదని కేరళ కాంగ్రెస్ యూనిట్ శుక్రవారంనాడు పెట్టిన పోస్టు ఈ వివాదానికి కారణమైంది. కేంద్రం ఇటీవల తీసుకువచ్చిన జీఎస్‌టీ శ్లాబుల్లో భాగంగా సిగరెట్, పొగాకుపై ఉన్న 28 శాతం పన్ను 40 శాతానికి పెంచింది. బీడీలపై పన్నును 28 నుంచి 18 శాతానికి తగ్గించింది. దీన్ని విమర్శిస్తూనే కేరళ కాంగ్రెస్ యూనిట్ పోస్ట్ పెట్టింది. దీనిపై జేడీయూ, బీజేపీ విమర్శలు గుప్పించింది. బిహార్ ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి ఈ పోస్ట్‌పై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. ఇది మొత్తం బిహార్ రాష్ట్రానికే అవమానమని, కాంగ్రెస్ నిజస్వరూపం ఏమిటో మరోసారి దేశప్రజానీకానికి తేటతెల్లమైందని అన్నారు. జేడీయూ నేత సంజయ్ కుమార్ ఝా సైతం 'కాంగ్రెస్ సిగ్గుమాలిన చర్య'గా దీనిని పేర్కొన్నారు. 'బీ అంటే కేవలం బీడీనే కాదు, బుద్ధి కూడా. అది మీకు లేదు' అని ఝా వ్యాఖ్యానించారు.
కాంగ్రెస్ అన్నిహద్దులు అతిక్రమించింది
బీజేపీ అధికార ప్రతినిధి షెహబాజ్ పునావాలా కాంగ్రెస్‌పై ఎక్స్‌లో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ మరోసారి అన్ని హద్దులు అతిక్రమించిందని, ఈ వ్యాఖ్యలను ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఆమోదిస్తారా అని ప్రశ్నించారు. మొదట ప్రధాన మంత్రి, ఆయన తల్లిని టార్గెట్ చేసుకుని అవమానించారని, ఇప్పుడు బీహార్ మొత్తాన్ని అవమానించారని అన్నారు.

## ఆయన్నినేనేం విమర్శించలేదు



**మేకార్తి దినపత్రిక చెన్నై:**
అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి తనకు సోదరుడితో సమానమని, ఆయన్ని వ్యక్తిగతంగా విమర్శించలేదని, అయితే మీడియాలో తాను విమర్శించినట్లు వస్తున్న కథనాలు అవాస్తవమని డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత పేర్కొన్నారు. ఇటీవల చెంగల్పట్టు జిల్లా మేల్‌మరువత్తూరులో జరిగిప ఓ వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రేమలత తమ పార్టీకి రాజ్యసభ సీటు కేటాయిస్తామని ఇచ్చిన హామీని ఈపీఎస్ నిలబెటుకోకుండా వెన్నుపోటు పొడిచారని విమర్శించినట్లు సోషల్ మీడియాలో ప్రత్యేక కథనాలు ప్రసారమయ్యాయి.
ఈ కథనాలు వాస్తవం కాదని తన ప్రసంగాన్ని సోషల్ మీడియా వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసిందని, ఇది ఖండించదగ్గదని గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన పత్రికలు వాస్తవ కథనాలను మాత్రమే ప్రజల్లో తీసుకెళ్లాలని, రెండు రాజకీయ పార్టీల నేతల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రేమలత ఆగ్రహం వ్యక్తంచేశారు.
ఈ కథనాలు వాస్తవం కాదని తన ప్రసంగాన్ని సోషల్ మీడియా వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసిందని, ఇది ఖండించదగ్గదని గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన పత్రికలు వాస్తవ కథనాలను మాత్రమే ప్రజల్లో తీసుకెళ్లాలని, రెండు రాజకీయ పార్టీల నేతల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రేమలత ఆగ్రహం వ్యక్తంచేశారు




## బ్యాలెట్ విధానంలోనే స్థానిక ఎన్నికలు




**మేకార్తి దినపత్రిక బెంగళూరు:**
రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలు, నగర పాలికెసంస్థల ఎన్నికలను బ్యాలెట్ పేపర్ పద్ధతిలోనే నిర్వహించాలని మంత్రివర్గం తీర్మానించింది. గురువారం సాయంత్రం విధానసౌధలో మంత్రివర్గ సమావేశం సీఎం సిద్ధరామయ్య(%జవీ నాఅఎఝుతీఝుఝుఝుష్ర%) అధ్యక్షతన జరిగింది. కేబినెట్ తీర్మానాలను శాసనసభా వ్యవహారాల శాఖామంత్రి హెచ్‌కే పాటిల్ మీడియాకు వివరించారు. ఇకపై స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్‌పేపర్ విధానంతోనే నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు సిఫారసు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.
రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఓటరు జాబితాను సిద్ధం చేసుకోవడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అవసరమైన నిబంధనల అమలు కోసం సవరణలు తీసుకురావాలని నిర్ణయించామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు అన్నింటినీ బ్యాలెట్ ద్వారానే జరపాలని తీర్మానించారు. డీసీఎం డీకే శివకుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న కనకపురకు అనుబంధమైన రాయసంద్ర గ్రామంలో కొత్త మెడికల్ కళాశాల ఏర్పాటుకు తీర్మానించారు. కర్ణాటక గృహమండలి రూ.65కోట్లతో 25 ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు పాలనాపరమైన అనుమతులకు అంగీకరించారు.
రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోను ఆశాకిరణ పథకం అమలు చేయదలచారు. తద్వారా అందరికీ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా పరీక్షలు జరిపించేందుకు రూ. 52.85 కోట్ల రూపాయల గ్రాంటు ఇచ్చేందుకు తీర్మానించారు. రైతులు, కన్నడ పోరాట నేతలపై నమోదు చేసిన 60 కేసులను రద్దు చేయాలని ఏకగ్రీవంగా ఆమోదించారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీల సుంకం 41పైసల నుంచి 42 పైసలకు పెంచుతూ తీర్మానించారు. బెంగళూరులో మెట్రో ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు తీర్మానించారు. మెట్రో స్టేజ్- 3లో భాగంగా జేపీనగర్ 4వ స్టేజి హెబ్బాళ దాకాను. హొసహళ్ళి నుంచి మాగడి రోడ్ కడబగెరె దాకా 37. 12 కిలోమీటర్‌ల పొడవుతో డబుల్ డెక్కర్‌ల నిర్మాణాలకు అంగీకరించారు. మంత్రివర్గ సమావేశంలో ఏకంగా 70 అంశాలకు సంబంధించి చర్చలు జరిపి ఆమోదించారు.

## పెంపుడు శునకాలకు మైక్రో చిప్



**మేకార్తి దినపత్రిక చెన్నై:**
రోజురోజుకు శునకాల బెడద అధికమవుతున్న నేపథ్యంలో గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ అధికారులు కఠిన చర్యలకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా పెంపుడు శునకాలకు 'మైక్రో చిప్' అమర్చాలం టూ గతంలో జారీ చేసిన ఉత్తర్వులను కఠినంగా అమలు చేయాలని నిర్ణయించారు.
పెంపుడు శునకాలకు మైక్రో చిప్
అమర్చకుంటే రూ.3,000 జరిమానా రోజురోజుకు శునకాల బెడద అధికమవుతున్న నేపథ్యంలో గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ అధికారులు కఠిన చర్యలకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా పెంపుడు శునకాలకు 'మైక్రో చిప్' అమర్చాలంటూ గతంలో జారీ చేసిన ఉత్తర్వులను కఠినంగా అమలు చేయాలని నిర్ణయించారు. ఇకపై పెంపుడు శునకాలకు మైక్రోచిప్ అమర్చని యజమానులకు రూ.3 వేల జరిమానా విధిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో కొద్దిరోజులుగా వీధి శునకాల బెడద అధికమవుతోంది.




వీధి శునకాలు పాదచారులపై దాడి చేసే ఘటనలు ప్రతిరోజూ సంభవిస్తున్నాయి. దీనికి తోడు పెంపుడు శునకాలు కూడా ప్రజలపై దాడిచేస్తున్న ఘటనలున్నాయి. తాము పెంచుకునే శునకాల వయసు పైబడడమో, అనారోగ్యం పాలవడమో జరిగితే ఆయా యజమానులు వాటిని రోడ్లపై వదిలేస్తున్నారు. అప్పటి వరకూ యజమానుల ఆలనాపాలనా పొందిన శునకాలు.. ఒక్కసారిగా రోడ్డున పడడంతో అవి భయభ్రాంతులకు గురై కనిపించినవారిపై దాడి చేస్తున్నాయి. ఈ వ్యవహారంపై సత్వర చర్యలు చేపట్టాలని నిర్ణయించిన జీసీసీ పెంపుడు శునకాలకు మైక్రో చిప్ అమర్చాలని ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులు అక్టోబరు నుంచి అమలుకు రానున్నాయి.
12,500 పెంపుడు శునకాలు. జీసీసీ పరిధిలో 12,500 పెంపుడు శునకాలకు మాత్రమే లైసెన్స్ పొందగా, లైసెన్స్ పొందని పెంపుడు శునకాల వివరాలు సేకరిస్తున్నట్టు జీసీసీ అధికారులు తెలిపారు. పెంపుడు శునకాలకు మైక్రో చిప్ అమర్చాలనిజనవరిలో నిర్వహించిన జీసీసీ కౌన్సిల్ సమావేశంలో తీర్మానిం చారు.ఆ ప్రకారం, శునకాలకు మైక్రో చిప్ అమర్చేందుకు మైక్రో చిప్ కొనుగోలు, అమర్చడంపై ప్రభుత్వ, ప్రైవేటు వెటర్నరీ ఆరోగ్య కేంద్రాలకు త్వరలో విధివిధానాలు వెలువరించనున్నట్లు తెలిపిన జీసీసీ అధికారులు, పెంపుడు శునకాలను బయటకు తీసుకెళ్లే సమయంలో వాటి మూతిని తప్పక మూసివేసేలా పరికరం ఏర్పాటు చేయాలని యజమానులకు సూచించారు. అలాగే, నగరంలోని 1.80 లక్షల వీధి శునకాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలోపు ర్యాబిస్ నిరోధక టీకాలు వేయాలని నిర్ణయించామని తెలిపారు

# అంతర్జాతీయం

## సుప్రీం కోర్టులో అమెరికా ప్రభుత్వ పిటిషన్



**మేకార్తి దినపత్రిక** అమెరికా :
సుంకాల విధింపు చట్టప్రకారం చెల్లదంటూ యూఎస్ అప్పీల్స్ కోర్టు ఇచ్చిన తీర్పును ట్రంప్ సర్కారు సుప్రీం కోర్టులో తాజాగా సవాలు చేసింది. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు భారత్‌పై సుంకాలు విధించడం అవసరమని తన పిటిషన్‌లో పేర్కొంది.
సుప్రీం కోర్టులో అమెరికా ప్రభుత్వ పిటిషన్.. భారత్ ప్రస్తావనఇంటర్నెట్ డెస్క్: సుంకాల విధింపునకు చట్టపరమైన చిక్కులు ఎదురు కావడంతో అమెరికా ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ట్రంప్ సర్కారు విధించిన సుంకాలు చట్టప్రకారం చెల్లుబాటు కావని ఫెడరల్ అప్పీల్స్ కోర్టు ఇటీవల తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ ట్రంప్ ప్రభుత్వం తాజాగా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. శాంతి స్థాపనకు సుంకాల విధింపు కీలకమని పిటిషన్‌లో పేర్కొంది.
రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో శాంతి స్థాపనకు భారత్‌పై సుంకాలు విధించామని అమెరికా ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై సుంకాలు విధించినట్టు చెప్పుకొచ్చింది. ఇది యుద్ధం ముగింపు కోసం తీసుకున్న ముఖ్యమైన చర్య అని సమర్థించుకుంది. సుంకాల విధింపునకు ముందు అమెరికా పతనావస్థలో ఉండేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ పిటిషన్‌లో పేర్కొన్నారు. అమెరికా విధానాలను ఇతర దేశాలు దుర్వినియోగం చేశాయని అన్నారు. సుంకాల విధింపు తరువాత ఆయా దేశాలు వేల కోట్ల డాలర్లను అమెరికాకు చెల్లిస్తున్నాయని చెప్పారు. అమెరికా మరింత శక్తిమంతంగా, ఆర్థికంగా గొప్ప స్థితిలోకి వచ్చిందని, అంతర్జాతీయంగా గౌరవం పెరిగిందని చెప్పారు.
ట్రంప్ విధించిన సుంకాలను ఇటీవల అమెరికా అప్పీల్స్ కోర్టు తీవ్రంగా తప్పుబట్టిన విషయం తెలిసిందే. సుంకాల కారణంగా ప్రపంచ వాణిజ్యం అస్తవ్యస్తంగా మారిందని వ్యాఖ్యానించింది. ఈ సుంకాలు చట్టవ్యతిరేకమని తేల్చి చెప్పింది. సుంకాల ఎత్తివేతకు అక్టోబర్ వరకూ సమయం ఇచ్చింది. ఈ లోపు సుప్రీం కోర్టులో సవాలు చేసుకోవచ్చని కూడా పేర్కొంది. అత్యవసర ఆర్థిక అధికారాల కింద ట్రంప్ ఈ సుంకాలను విధించారు. ఇది చట్టవ్యతిరేకంటూ కింది కోర్టు అంతకుముందు ఇచ్చిన తీర్పును అప్పీల్స్ కోర్టు తన తీర్పులో సమర్థించింది.
ఈ తీర్పుపై ట్రంప్ మండిపడ్డారు. ఇది సరికాదని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఈ తీర్పునకు వ్యతిరేకంగా పోరాడతానని అన్నారు. అప్పీల్స్ కోర్టు తీర్పును అమెరికా సర్వోన్నత న్యాయస్థానంలో సవాలు చేస్తానని అన్నారు. అంతిమ విజయం అమెరికాదేనని ప్రకటించారు

## ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ ఆర్మనీ కన్నుమూత



**మేకార్తి దినపత్రిక మిలన్, సెప్టెంబరు :**
ఇటలీకి చెందిన ప్రపంచ ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ జియోర్గియో ఆర్మనీ కన్నుమూశారు. ఆయన వయసు 91 ఏళ్లు. తాను నెలకొల్పిన జియోర్గియో ఆర్మనీ ఫ్యాషన్ హౌస్ 50 ఏళ్ల ఉత్సవాన్ని ఈ నెలలో నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్న సమయంలోనే ఆయన తుది శ్వాస విడిచారు. సాధారణ ఇటాలియన్ ఫ్యాంటు, షర్టు వంటి రెడీమేడ్ దుస్తులతో వ్యాపారాన్ని ప్రారంభించి దాన్ని 10 బిలియన్ డాలర్ల సామ్రాజ్యంగా విస్తరించారు. సౌందర్య దృష్టిని వ్యాపారంగా మార్చడంలో విజయం సాధించిన పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందారు. 1934 జూలై 11న పియాసెంజా అనే చిన్న పట్టణంలో జన్మించిన ఆయన తొలుత ఓ డిపార్ట్‌మెంట్ స్టోర్‌లో విండో డెకరేటర్‌గా పనిచేశారు. అనంతరం ఫ్యాషన్ రంగంపై దృష్టి సారించి విజయం సాధించారు.

## థాయ్‌లాండ్ ప్రధానిగా అనుతిన్ చార్న్‌విరాకుల్



**మేకార్తి దినపత్రిక థాయ్‌లాండ్**
తదుపరి ప్రధానిగా అనుతిన్ చార్న్‌విరాకుల్ ను అక్కడి పార్లమెంట్ ఎన్నుకుంది. మాజీ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రను అక్కడి రాజ్యాంగ న్యాయస్థానం పదవి నుంచి తొలగించిన నేపథ్యంలో కొత్త ప్రధాని ఎన్నిక అనివార్యమైంది. భూమ్ జైతై పార్టీకి చెందిన అనుతిన్.. షినవత్ర నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో పనిచేశారు. గత రెండేళ్లలోనే థాయ్‌లాండ్‌కు మూడో ప్రధాని రావడం గమనార్హం. కాగా కాంబోడియా సెనేట్ అధ్యక్షుడు హన్‌సేన్‌తో ఇటీవల థాయ్‌లాండ్ ప్రధాని షినవత్ర ఫోన్‌లో మాట్లాడటం సంచలనం రేపింది. ఇరుదేశాల మధ్య సరిహద్దు వివాదా లు తీవ్రంగా ఉన్న సమయంలో పొరుగుదేశం నేతతో కీలక విషయాలు పంచుకున్న తీరు వివాదాస్ప దమైంది.దానిపై విచారణ జరిపిన దేశ రాజ్యాంగన్యాయస్థానం షినవత్ర తీరు నైతిక ప్రమా ణాలనుఉల్లంఘించడమేనని తేల్చిచెప్పింది.రాజ్యాంగం ప్రకారం ఇటువంటి వారికి ప్రధాని స్థానంలో ఉండే అర్హత లేదని పేర్కొంటూ ఆమెను పదవి నుంచి తొలగిస్తు న్నట్లు వెల్లడించింది. షినవత్ర ప్రధానిపదవినుంచి వైదొలిగారు

# ఆరోగ్య ఉప కేంద్రం అద్దాలను

## పగులగొట్టిన దుండగులను శిక్షించాలి




**మేకార్తీ దిన పత్రిక ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం ఇందిరమ్మ కాలనీలోగల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం కిటికీ అద్దాలను గుర్తు తెలియని దుండగులు మద్యం సేవించి రాళ్లతో కిటికీ అద్దాలను పగులగొట్టారు ప్రజలకు ఆరోగ్య అవసరాలకు ఉపయోగపడే ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే కొంతమంది దుండగులు విధ్వంసంసృష్టిస్తూ కిటికీఅద్దాలను ధ్వంసం చేస్తున్నారు పోలీసులు వెంటనే స్పందించి దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు

# గణపతి పూజ కార్యక్రమంలో

## పాల్గొన్న టీఆర్ఎస్ పార్టీ నాయకులు



**మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని టీం దేవరాద యూత్ వారు ఏర్పాటు చేసిన గణపతి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్న నాఫ్కాప్ చైర్మన్ కొండూరు రవీందర్రావు రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న.గారు మాజీ మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వజ్రమ్మ భౌతికకాయానికి

## కేటీఆర్ నివాళులు




**మే కార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**

మాజీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ భౌతికకాయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులు అర్పించారు

వంటేరు ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేటీఆర్ తో పాటు ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డిలు అంత్యక్రియలకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

# ఇందిరమ్మ చీరలు పంపిణీ



**మేకార్తి దిన పత్రిక ప్రతినిధి**

హైద్రాబాద్ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళకు రెండు ఇందిరమ్మ చీరలు అందించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంలా నాసిరకం చీరలు కాకుండా ఒక్కొక్కటి ?800 విలువ గల రెండు నాణ్యమైన చీరలు అందించనున్న ప్రజాప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరల పంపిణీ ఈ పథకం ద్వారా 6000 మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి,తెలంగాణ చేనేత రంగాన్ని కాపాడుతున్న రేవంతన్న సర్కార్.. పండుగ పూట ఆడబిడ్డల కండ్లల్లో సంతోషం నింపుతున్న ప్రజాప్రభుత్వం

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

## చేసిన బిజెపి నాయకులు మండల అధ్యక్షులు శౌలా క్రాంతి కుమార్



**మేకార్తి దిన పత్రిక ముస్తాబాద్**

భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోదీ పేద ప్రజలపై భారం పడకుండా ఉండడం కోసం జీఎస్టి స్లాబ్ లను నిత్యావసర మరియు ఆరోగ్య రంగాలపై పూర్తిగా తగ్గించినందుకు గౌరవ ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,చిట్టినేని శ్రీనివాస్ రావు,బాధ నరేష్,కస్తూరి కార్తీక్ రెడ్డి,మీస శంకర్,కమిటీకారి పద్మ,దీటి సత్యం,పెంజర్ల కళ్యాణ్,పప్పుల శ్రీకాంత్,బుర్ర శ్రీను,నవీన్,వినయ్,నిమ్మల యాదగిరి,బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# దుబ్బాక నియోజకవర్గ చేయూత

## పెన్షన్ దారుల సన్నాహక సభ



**మేకార్తీ దినపత్రిక**
**ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్**

వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచాలని వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మొత్తం చేయూత పెన్షన్లన్నీ నాలుగువేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ దుబ్బాక పట్టణంలోని రజినీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో చేయూత పెన్షన్ దార్ల సన్నాహక సభను నిర్వహించడం జరిగింది.

ఈ సభకు దుబ్బాక నియోజకవర్గం నాయకులు ముక్కపల్లి కనకరాజు అధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సభలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ " అధికారంలోకి వచ్చిన వెంటనే చేయూత పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దారుణంగా మోసం చేయడం జరిగిందని అన్నారు.

ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు గడుస్తున్న ఒక్క రూపాయి పెన్షన్ కూడా పెన్షన్ లేదని అన్నారు.

ముఖ్యమంత్రి పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు కనీసం మాట్లాడకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్నాయని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగ్లాలో పుట్టి వచ్చిన నాయకుడు ప్రతిపక్ష నేత కేసీఆర్ గడీల నుండి పుట్టి వచ్చిన నాయకుడు అందుకే పెన్షన్ దారుల పక్షాన వాళ్లు నిలబడడం లేదని అన్నారు. తాను గుడిసెలో పుట్టిన బిడ్డగా పెన్షన్ దారుల పక్షాన పోరాటం చేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు.

పెన్షన్లు పెరిగేంత వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.

సెప్టెంబర్9న హైదరాబాద్లో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ సభకు దుబ్బాక నియోజక వర్గ పరిధిలోని ఆరు మండలాల నుండి పెన్షన్ దారులు పెద్ద ఎత్తున కదలి వచ్చారు.

# విదేశీ పత్తి దిగుమతులపై

## కేంద్ర ప్రభుత్వ సుంకాల తగ్గింపును ఉపసంహరించుకోవాలి

**మేకార్తీ దినపత్రిక**
**చేర్యాల ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్**

కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వదేశీ పత్తి రైతులను నట్టేట ముంచడానికి పూనుకున్నదని విదేశీ పత్తి దిగుమతుల సుంకాలను 11% తగ్గించడానినీ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదనీ సుంకాల తగ్గింపులు వెంటనే విరమించుకోవాలని తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున విదేశీ పత్తి దిగుమతి తగ్గింపు నోటిఫికేషన్ పత్రాలను రైతు సంఘం ఆధ్వర్యంలో చేర్యాల పాత బస్టాండు కూడలిలో నిరసన తెలియజేసి నోటిఫికేషన్ పత్రాలను దగ్ధం చేసి ఈ నోటిఫికేషన్ ఒప్పందాన్ని విరమింప చేయాలని స్వదేశీ పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ ఇప్పటికే పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక నష్టపోతు ఆత్మహత్యల పాలవుతున్నారని ఈ పత్తి రైతులను మరింత ప్రమాదంలోకి నెట్టే విధంగా అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను రైతులంతా ఖండించాలని పిలుపునివ్వడం జరిగింది. వెంటనే బిజెపి మోడీ ప్రభుత్వం దిగుమతి సుంకాలను 50 శాతానికి పెంచాలని, పత్తి పంటకు గిట్టుబాటు ధర 10 వేల



75 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో రైతు సంఘం నిర్వహించే పోరాటాలకు రైతులు మద్దతు తెలుపుతూ పార్టీలకతీతంగా పాల్గొని మోడీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని రైతులంతా ఏకం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండ కింది అరుణ్ కుమార్, బెజాడి మల్లారెడ్డి, జక్కుల ఎల్లయ్య, తుప్పతీరాజు , దండమైన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బాధనేని సత్యనారాయణ



వేకార్తి దినపత్రిక ధర్మపురి ధర్మపురి మండలం నక్కలపేట గ్రామానికి చెందిన గూడూరి శంకరయ్య, బాదినేని అమృతవ్వ మృతి చెందగా విషయం తెలుసు కున్న మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మృతుల కుటుంబలను పరమర్శిం చరు.మృ తుల చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. మంత్రి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులకు బాధినేని సత్యనారాయణ, ఆకులమ హేష్,వెంకటేష్ ఇతర గ్రామ కార్యకర్తలు ఉన్నారు.

# ఉపాధ్యాయులే రేపటి తరానికి దిక్సూచి



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్**
**చేర్యాల ప్రతినిధి కార్రోల్ల నవజీవన్**

ఉపాధ్యాయులే రేపటి తరానికి దిక్సూచి అని ఆకునూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడిచెల్మి అయోధ్య అన్నారు గురుపూజ దినోత్సవం సందర్భంగా స్కూలు టీచర్లను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేపటి సమాజాన్ని ఒక క్రమ పద్ధతిలో ఉంచగలిగిన శక్తి ఉపాధ్యాయుడికి మాత్రమే ఉంటుందన్నారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి చక్కని మార్గం వేసే బాధ్యత ఉపాధ్యాయునిదే అని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ప్రయోజకులగా తయారుచేసే గొప్ప పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి మాత్రమేనని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారు ఆశీస్సులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ తోళ్ల రాజేశ్వరి, ఏ ఏపీసీ సభ్యులు అందే అశోక్, కాంప్లెక్స్ హెచ్ఎం శనిగరం వీరస్వామి, ఉపాధ్యాయులు నాగిళ్ళ శ్యామ్ సుందర్ రెడ్డి, ఉప్పల ప్రేమ్ కుమార్, దాసరి సమ్మయ్య, చౌదరిపల్లి నరేష్, బండ సరోజిని దేవి, గిరక భవాని, పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాలతో వినాయకుడి నిమజ్జనం



**మేకార్తి దిన పత్రిక సెప్టెంబర్ సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి**

వినాయక నవరతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని ఆయా శాఖల అధికారు లు, సిబ్బంది వినాయకుడి భక్తి శ్రద్ధలతోశోభాయాత్ర వైభవంగానిర్వహించారు. సిరిసిల్ల మానేరు తీరంలోనిమజ్జనంచేశారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, రాంచందర్, ప్రవీణ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, డీటీసీపీఓ అన్సార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో లడ్డు వేలం పాట



**మేకార్తీ దినపత్రిక సిద్దిపేట్**

సిద్దిపేట్ వారి ఆధ్వర్యంలో మొదటి గణేష్ నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలం పాటలో బి ప్రభాకర్ రెడ్డి 25,116 రూపాయలకు గెలుచుకోవడం శుభదాయకం మరియు ఆ గణనాథుని ఆశీస్సులు మెండుగా ఉండి వారికి ఆయురారోగ్యాలు మరియు అష్టైశ్వర్యాలు ఆ గననాథుడు ప్రసాదించాలని టాటా సిద్దిపేట వారు కోరుకుంటున్నారు .

# చాయ్ బంక్ కేఫ్‌ని ప్రారంభించిన

## బంగ్లా శ్రీధర్



**మేకార్తి దిన పత్రిక సెప్టెంబర్ గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంబిరిపేట మండల కేంద్రంలోని ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు కోడ రమేష్ మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మరియు మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ మరియు నాగరాజు పూల్యా నాయక్ దేవేందర్ యాదవ్ చంద్రం యాదవ్ రాజేష్ స్వామి నవీన్ రాజు శ్రీనివాస్ చారి. దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

